JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 22-07-2026
Medchal - Malkajgiri । Wednesday 22-07-2026
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 51
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 51 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


# అప్పుడు శ్రీలంక, బంగ్లాదేశ్..
# ఇప్పుడు ఢిల్లీనా?



న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధికారిక నివాసం 7 లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలో కాంగ్రెస్ చేపట్టిన నిరసన సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో శాంతియుత నిరసన హక్కు, ప్రజాస్వామ్యం, జాతీయ భద్రత మధ్య సమతుల్యతపై దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.

...మిగతాది 2 లో

ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన..
జాతీయ భద్రత ఉల్లంఘన!

## కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన..

- భయానక పరిస్థితిని వివరించిన కంగనా రనౌత్
- పార్లమెంట్ వైపు నిరసనకారుల దూకుడుతో ఉద్రిక్తత
- ఓ భవనంలో తనను లోపల పెట్టి తాళం వేశారని చెప్పిన కంగనా
- ఒక దశలో వారు మాపై దాడి చేస్తారేమోనని భయపడ్డామన్న కంగనా



## దేవాదులపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం

- ప్రతిపక్షాలకు మంత్రి పొంగులేటి సవాల్..!
- దేవాదుల ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చకు ప్రభుత్వం సిద్ధం. వర్షాభావ పరిస్థితులపై సమీక్ష, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

జయభేరి, హైదరాబాద్ :

దేవాదుల ప్రాజెక్టుపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సాగునీటి అంశంపై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధమని ప్రకటించినట్లే, దేవాదుల ప్రాజెక్టుపైనా ప్రత్యేకంగా ఒకరోజు చర్చ జరపడానికి ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు నిర్మాణాత్మక



## వాంగ్ చేసిన తప్పేంటి..?

2 లో



హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ కళాశాల, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ & పారామెడికల్ కళాశాలల నిర్మాణ పనులను పరిశీలించాను. నిర్లక్ష్యం, అలసత్వానికి ఎలాంటి అవకాశం లేదు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు. నాణ్యమైన విద్యకు అత్యాధునిక మౌలిక వసతులు అందించడం మా ప్రభుత్వ బాధ్యత. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌తో పాటు హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్‌లో చేపట్టిన ప్రతి ప్రాజెక్టు నిర్ణీత గడువులో పూర్తి చేస్తాం.

## ఎడ్యుకేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలి

- భూములు కోల్పోయిన రైతులకు వారంలోగా పట్టాలు ఇవ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డి

వికారాబాద్ :

వికారాబాద్ జిల్లా హకీంపేటలో ఎడ్యుకేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. ఇప్పటినుంచి ప్రతి నెలా పనుల పురోగతిని తనిఖీ చేస్తానని చెప్పారు. ముఖ్య మంత్రి ఎడ్యుకేషన్ హబ్కు సంబంధించి ఆయా విద్యా సంస్థల భవన నిర్మాణాలను, ఆ ప్రాంత అభివృద్ధి ప్రణాళికలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎడ్యుకేషన్ హబ్లో భాగంగా నిర్మిస్తున్న ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, వెటర్నరీ కాలేజీలు, ఫిజియో థెరఫీ - పారా మెడికల్ కాలేజీలు, సంబంధిత హాస్టళ్ల నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఎడ్యుకేషన్ హబ్లో ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి నెలవారీ పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతీ నెలా పనుల పురోగతిపై తనిఖీ చేయడమే కాకుండా ఒక రోజు సైట్లోనే బస చేస్తానని చెప్పారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి వారిని సస్పెండ్ చేయడానికి వెనుకాడొద్దని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా ప్లాట్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

▶▶ మొదటిపేజీ తరువాయి



# కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన..

- భయానక పరిస్థితిని వివరించిన కంగనా రనౌత్
- పార్లమెంట్ వైపు నిరసనకారుల దూకుడుతో ఉద్రిక్తత
- ఓ భవనంలో తనను లోపల పెట్టి తాళం వేశారని చెప్పిన కంగనా
- ఒక దశలో వారు మాపై దాడి చేస్తారేమోనని భయపడ్డామన్న కంగనా

జయభేరి, న్యూఢిల్లీ :

దేశ రాజధాని ఢిల్లీలో చోటుచేసుకున్న నిరసనల నేపథ్యంలో తాను ఎదుర్కొన్న భయానక పరిస్థితులను బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ వివరించారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో, తాను ఉన్న భవనానికి అధికారులు తాళం వేశారని ఆమె తెలిపారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన ఆమె, నిరసనకారుల తీరు చూసి పలువురు ఎంపీలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. నిరసనకారులు పార్లమెంటు ముట్టడికి ర్యాలీగా తరలివచ్చిన సమయంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని ఆమె పేర్కొన్నారు. "మీరు కూడా లోపలే ఉన్నారు కదా.. ఆ సమయంలో అందరూ ఎంతగా భయపడ్డారో గమనించే ఉంటారు. భద్రతా కారణాల దృష్ట్యా గేట్లు మూసివేయడంతో ఎంపీలందరూ లోపలే ఉండిపోవాల్సి వచ్చింది. సభ వాయిదా పడినప్పటికీ మేము బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిరసనకారులు మాపై దాడి చేస్తారేమోనన్న భయం ఒక దశలో కలిగింది" అని కంగనా చెప్పుకొచ్చారు. ఆందోళనకారులను అదుపు చేసి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరోధించిన ఢిల్లీ పోలీసులను ఆమె ప్రశంసించారు. "ఢిల్లీ పోలీసుల పనితీరు అభినందనీయం. వారు మాకు కవచంలా నిలిచి, నిరసనకారుల దాడులను ఎదుర్కొన్నారు. ఎవరికీ ఎలాంటి హాని కలగకుండా రక్షణ కల్పించారు. వారికి నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అని ఆమె అన్నారు. నీట్ పరీక్ష అక్రమాలపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళనలు ఉద్ధృతమయ్యాయి. నిరసనకారులు పార్లమెంట్ వైపు మార్చ్‌కు ప్రయత్నించడంతో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సరిగ్గా అదే సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

## దేవాదులపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం

సూచనలు చేస్తే వాటిని తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో కంటింజెన్సీ ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధికారిగా నియమించామని, వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, వర్షాభావ ప్రభావంపై సమగ్ర నివేదికలను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించి అవసరమైన సహాయాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే కోతుల బెడద నివారణకు అవసరమైన చర్యలపై కూడా రైతులకు సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే 24 గంటల్లోపు మరమ్మతులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఇందుకు అవసరమైన నిధుల విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. దేవాదుల, సాగునీటి పారుదల శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులపై రైతులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. రాజకీయ అంశాలపై స్పందిస్తూ ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నేతలు వాస్తవాలను పక్కనపెట్టి అబద్ధాలను ప్రచారం చేయడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం చేసే ప్రతి పనిని విమర్శించడమే కాకుండా, ప్రజలకు ఉపయోగపడే మంచి సూచనలు చేస్తే వాటిని స్వీకరించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. తమను ప్రశ్నించే ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఏమి చేసిందో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు, రైతులు, నిరుద్యోగుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# సోనం వాంగ్ చుంగ్ చేసిన తప్పేంటి..?

- ప్రజాస్వామ్యంలో ఉన్నామా..?
- నియంత పాలనలో బతుకుతున్నామా..?
- విద్యార్థుల జీవితాలు బలి పెడుతూ నడిపే ఈ ప్రభుత్వం... భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతుందా..?
- రాక్షస పాలనలో నా దేశం నలిగిపోతుందా..?
- ఓ విద్యార్థి మేలుకో.. నీ దేశాన్ని ఏలుకో..



జయభేరి, హైదరాబాద్ :

ఇదే ఇప్పుడు భారతదేశ మొత్తం యువత లేవనెత్తుతున్న ప్రశ్నలు ఇప్పుడు సమాజాన్ని ఆలోచింపజేస్తున్నాయి. లక్షలాదిమంది విద్యార్థులు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని గత 20 రోజులుగా ఉపవాస దీక్ష చేస్తున్న సోనం వాంగ్ చుంగ్ ఆమ రణ నిరాహార దీక్షను భగ్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వ బలగాలు నియంత పాలనకు తెరతీసాయి. వరుసగా నీటి పేపర్ లీక్ కావడం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోగా తాను చేసిన పని సబవే అన్నట్టుగా ప్రవర్తిస్తూ ఎంతోమంది జీవితాలను బలి తీసుకున్న ఉదంతం భారతదేశ విద్యార్థులను రెచ్చగొట్టేలా చేసింది.. అంతేకాదు బిజెపి ప్రభుత్వం సోనం వాంగ్ చూంగ్ ను ఏకంగా దేశద్రోహి కింద పరిగణిస్తూ ఎన్నో పోస్టులు కామెంట్లు ట్రోల్స్ చేయడం వాళ్ళ అసమర్ధ పాలనకు నిదర్శనంగా కనిపిస్తోంది..
నిజానికి సోనం ఇప్పుడే కొత్తగా ఆమరణ నిరాహార దీక్ష చేశారా.. తను ఎన్నోసార్లు ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ఆమరణ నిరాదీక్షను చేస్తూ వస్తున్నాడు. భారతదేశ గౌరవాన్ని కాపాడుతూ శాంతిపద పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సోనం గారిని దొంగలు ఎత్తుకెళ్లినట్టుగా ఎత్తుకెళ్లి ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి విజయగర్వ మోగిస్తున్న మోడీ ప్రభుత్వం సిగ్గుతో దలదించుకోవాల్సిన సమయం రాబోయే కాలంలో ఖచ్చితంగా ఉంటుంది... ఇది నిజానికి ప్రతి ఒక్క భారతీయుడు సమస్యగా పరిగణించాలి. ఒక్కొక్క విద్యార్థులు జంతర్ మంతర్ దగ్గర లక్షలాదిమంది విద్యార్థులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం తెలియజేస్తుంటే కేంద్ర పోలీసు బలగాలు విచక్షణ రహితంగా కర్రలతో తలలు పలగొడుతూ నెత్తురుడిన జంతర్ మంతర్ జూలై 20వ తేదీ ఒక చీకటి దినంగా పరిగణిస్తోంది... ఇదే ఇప్పుడు భారతదేశ యువత కాక్రోచ్ జనతా పార్టీ లేవనెత్తిన ఈ ఉద్యమం చిలికి చిలికి గాలి వానగా మారుతుంది.. కాక్రోచ్ జనతా పార్టీ ఇది మోడీ పాలనకు చరమగీతం పాడేందుకే పుట్టిందా?
కాక్రోచ్ జనతా పార్టీ ఏ క్షణాన సోషల్ మీడియాలో వైరల్ గా మారిందో ఆ రోజు నుంచి మోడీ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.. ఒకవైపు మోడీ ఏకచిత్రాధిపత్యాన్ని చేస్తూ తల పానాలను భారతదేశం అగ్రగామిగా నిలుస్తుంది అని సోషల్ మీడియాలో ఎన్నో పుంకాలు పుంకాలుగా వీడియోలు చేస్తున్న దాని వెనుక చీకటి కోణం భారతదేశంలోని రైతులు నిరుద్యోగ యువత చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలు బలి అవుతున్నాయి అనే విషయాన్ని ఇప్పుడు పిల్లల కన్న తల్లిదండ్రులు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది... బిజెపి ఏ క్షణాన దేశాన్ని అధికారంలోకి చేజిక్కించుకుందో ఆ రోజు నుంచి అనేక ఆరోపణలతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకొని శాంతిపద చర్చల్లో భాగంగా శాంతియుతంగా ఉద్యమాన్ని చేయడం మొదలుపెట్టింది.. ఈ ఉద్యమానికి సోనం వాంగ్ చూంగ్ తోడవడంతో మరింత ఉద్రిక్తంగా మారింది... 20 రోజులుగా ఆయన ఎలాంటి ఆహారం తీసుకోకుండా దేశ ప్రజల కోసం విద్యార్థుల కోసం ప్రజాస్వామ్యం కోసం ఆయన నిరాహార దీక్ష చేస్తుంటే బిజెపి ప్రభుత్వం కనీసం ఆ శాంతియుత పోరాటానికి చలించకుండా అధికార మదంతో పోలీసులను ఉసిగొలిపి జంతర్ మంతర్ వేదికను లేకుండా చేయడానికి యువత నెత్తురుతో తడిపింది...
ఢిల్లీలోని జంతర్ మంతర్ నెత్తురు వాడిన రోడ్లు చూసిన ప్రతి ఒక్కరికి గుండె పగిలేలా ఆవేశం రావచ్చు. కానీ బిజెపి నేతలకు కనీసం మనస్సు కూడా లేకుండా అనాలోచితంగా అధికార దాహంతో అధికార మదంతో విద్యార్థులను చదరగొట్టడానికి కర్రలతో కనీసం పోలీసుల వాళ్ళు ఆర్ఎస్ఎస్ గుండాల అన్న విధంగా మారేలా జరిగిన ఆ ఘటన ఈ భారత దేశ చరిత్ర మరువలేనిది... దేశమంటే మట్టి కాదు ఈ దేశమంటే మనుషులోయి అన్న గురజాడ సిగ్గుతో తలదించుకోవాలేమో... ఎందుకంటే ఈ దేశంలోని మనుషులు ముఖ్యంగా విద్యార్థులు రేపటి భవిష్యత్తు రేపటి భారతదేశం తలలు పగిలేలా దెబ్బలు తిని మోడీకి ఓటు వేయం మోడీ గద్దె దిగిపో అని అరిచే అరుపులు మోడీకి వినపడలేదా..? ప్రధానమంత్రిగా తాను ఎంతగా అవమానం పొందాడు కనీసం ఒక ప్రజా నేతగా ఆయన తన ఓటమిని అంగీకరించలేదా? తన మంత్రిత్వ శాఖలో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న ధర్మేంద్ర ప్రధాను ఎందుకు వారించలేకపోయాడు? కనీసం విద్యాశాఖ మంత్రిని తొలగించే ప్రయత్నం కూడా చేయలేని అసమర్ధ ప్రధానిగా ఎందుకు మారాడు? అంటే ప్రధానమంత్రిగా మోడీ పరిపాలిస్తున్న అధికారం మొత్తం ఆర్ఎస్ఎస్ చేతుల్లో ఉందనేది అనేకమంది ఆలోచన పొరల్లో బహిర్గతంగా వినిపిస్తోంది... జంతర్ మంతర్ వేదికలు జరిగిన గత ఘర్షణలో ఎంతోమంది విద్యార్థుల తలలు పగిలి రక్తపుటేరులు పారాయి.. ఒళ్ళు



కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు,
బెస్ట్ ఆడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత

గగుర్పాటుచేలా ఒక విద్యార్థి కొట్టండి నన్ను ఇంకా బాగా కొట్టండి అంటూ అరిచే అరుపులు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి... ఈ వీడియోలు సోషల్ మీడియాలో వేలకొద్దీ చెక్కర్లు కొడుతున్నాయి.. సోషల్ మీడియాను నమ్ముకున్న బీజేపీ ప్రభుత్వం అదే సోషల్ మీడియాతో పతనం అయ్యే స్థితికి దిగజారి పోయిందంటే అంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉండదు..
దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి మత ఘర్షణలు కుల పంచాయతీలు అన్ని రాష్ట్రాల్లో కాషాయపు జెండా ఎగరాలన్న ఒక స్వార్థపూరితమైన ఆలోచన ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేశాయి.. 29 రాష్ట్రాల్లో దాదాపు 60% పైగా బిజెపి అధికారం చేజిక్కించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని దక్కించుకోవడానికి చేయని ప్రయత్నం లేదు.. కానీ కేంద్ర మంత్రి గా పనిచేస్తూ విద్యాశాఖ మంత్రిగా ప్రమాణం చేసిన ధర్మేంద్ర ప్రధాన్ కనీసం బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాల్సింది పోయి ఒక్క మాట కూడా మాట్లాడకుండా కేంద్ర పోలీసు బలగాలను పంపడం ఈ దేశ భవిష్యత్తును నాశనం చేయడం ఒక రాజకీయ పార్టీగా చరిత్రపుటల్లో చీకటి రోజును తానే లిఖించుకుంది... ఆర్ఎస్ఎస్ భావజాలంతో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పక తప్పదు... కచ్చితంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక మానదు... దేశంలో ఎక్కడ చూసినా జంతర్ మంతర్ వేదికగా తలలు పలికి నెత్తురు కారుతూ పోలీసు లాటిలు విరిగేలా దెబ్బలను భరిస్తున్న యువతను చూస్తే కన్న తల్లిదండ్రుల గుండె పగిలిపోతుంది.. ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా నియంత పాలనలో ఉన్నామా అన్న ప్రశ్నలు విద్యార్థులు సంధిస్తుంటే కేంద్ర ప్రభుత్వం సిగ్గుతో తలదించుకొని ఒక్క మాట కూడా మాట్లాడకుండా పోతుంది...
భారతదేశ యువత స్వామి వివేకానందుడు చెప్పిన మాటను ఇక్కడ గుర్తు చేసుకోవాలి... ఓ యువత దేశాన్ని ఏలుకో అని చెప్పిన ఆయన మాట ఇవ్వాళ పరిహాసం అవుతోంది... శాంతియుతంగా నిరసన కార్యక్రమం తెలిపిన కేంద్ర ప్రభుత్వం భరించలేని కోపంతో గత 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్ చూంగ్ ని అరెస్టు చేయడం ఒక దొంగలాగా ఎత్తుకెళ్లి దీక్షను భగ్నం చేయడం బిజెపి అసమర్థ పాలనకు నిదర్శనంగా కనిపిస్తోంది... పైగా అతను దేశద్రోహి అంటూ అతనిపై ఎన్నో ఆరోపణలు చేస్తున్న బిజెపి తన వక్రబుద్ధిని ప్రదర్శించుకుంటుంది. ఓ యువత మేలుకో ఈ దేశాన్ని ఏలుకో వివేకానంద సూక్తి ఇప్పుడు పరిహాసమవుతూ యువతను సమాధి చేసేలా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దుశ్చర్య ధమనకాండ చరిత్ర పుటల్లో జూలై 20 చీకటి రోజుగా మిగిలిపోతుంది. ఇప్పటికైనా ఓ యువత మేలుకో దేశాన్ని ఏలుకో అన్న మాటను నిజం చేస్తూ ప్రతి యువత ఢిల్లీలోని జంతర్ మంతర్ లో జరిగిన దారుణ ఘటనకు మనందరం కలిసి శిరసు వంచి విద్యార్థులందరికీ క్షమాపణలు చెప్పాల్సిందే... కేంద్ర ప్రభుత్వంపై ఎదురు దాడి చేయాల్సిందే. ప్రశ్నించే హక్కును కోల్పోతే బానిసలుగా మారుతారు అన్న అంబేద్కర్ అక్షర సాక్షిగా ప్రశ్నించు నీ దేశాన్ని పరిరక్షించు అన్న నినాదాన్ని ఈ దేశం యువత తీసుకెళ్లాలి... అంతేకానీ మతం మత్తులో పార్టీకి బానిసలుగా మారుతూ సమిధలుగా మిగిలిపోకండి. ఈ సమస్య మీద మనది అందరిదీ ఒక్క మాటలో చెప్పాలంటే యావత్ భారతదేశం యొక్క విద్యార్థులది... కాక్రోచ్ జనతా పార్టీ ఏ క్షణాన ఆవిర్భవించిందో కానీ బిజెపి పతనానికే అన్నట్టుగా ఇవ్వాలా అన్ని ప్రసార మాధ్యమాల్లో కనిపించడం బిజెపి ఓటమికి దారులు పడ్డట్టుగా కనిపిస్తోంది.... జూలై 20న జరిగిన ఆ ఘటన బిజెపి చరిత్ర పుటల్లో తన ఓటమిని తానే లిఖించుకుంటుంది.

# అప్పుడు శ్రీలంక, బంగ్లాదేశ్.. ఇప్పుడు ఢిల్లీనా?

- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన..
- జాతీయ భద్రత ఉల్లంఘన!

జయభేరి, న్యూఢిల్లీ :

దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారిక నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్ (సేవా తీర్థ్) వైపు నిరసన ర్యాలీ నిర్వహించడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ మొదలైంది. మంగళవారం జరిగిన ఈ నిరసన సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ప్రతిపక్ష నాయకులను ఢిల్లీ పోలీసులు అక్కడి నుంచి తొలగించి అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యతో ప్రజాస్వామ్య హక్కులు, భద్రతా పరిరక్షణ, నిరసనల పరిమితులపై జాతీయ స్థాయిలో విస్తృత చర్చ ప్రారంభమైంది. ఈ నిరసనలో ప్రధానంగా అధికార కేంద్రానికే ర్యాలీని మళ్లించడం చర్చనీయాంశమైంది. సాధారణంగా పార్లమెంట్ పరిసరాలు లేదా ప్రభుత్వం అనుమతించిన నిరసన ప్రాంతాల్లో ఆందోళనలు నిర్వహించే ఆనవాయితీ ఉండగా, నేరుగా ప్రధాని నివాసం వైపు ర్యాలీ చేపట్టడం భద్రతా పరంగా ఆందోళన కలిగిస్తోందని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అత్యంత భద్రత కలిగిన ప్రాంతానికి భారీ సంఖ్యలో ప్రజలు చేరుకోవడం వల్ల చట్టవ్యవస్థకు సవాళ్లు తలెత్తే అవకాశముందని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాన్ని కొందరు సోషల్ మీడియా వినియోగదారు



లు దక్షిణాసియాలో గతంలో చోటుచేసుకున్న రాజకీయ సంక్షోభాలతో పోలుస్తున్నారు. శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో తీవ్రమైన రాజకీయ, ఆర్థిక సంక్షోభాల సమయంలో పెద్ద ఎత్తున ప్రజలు అధ్యక్షుడు, ప్రధానమంత్రి అధికారిక నివాసాలపైకి దూసుకెళ్లిన ఘటనలను ప్రస్తావిస్తూ, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం అవసరమే అయినప్పటికీ, రాజ్యాంగ సంస్థల భద్రతకు భంగం కలిగించే పరిస్థితులు ఏర్పడకూడదని వారు సూచిస్తున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేయడానికి పార్లమెంట్ చర్చలు, ప్రజాస్వామ్య సంస్థలు, ఎన్నికల ప్రక్రియ వంటి రాజ్యాంగబద్ధ మార్గాలను ఉపయోగించడం ఉత్తమమని అంటున్నారు. అధికార నివాసాల వైపు భారీ ర్యాలీలు నిర్వహించడం వల్ల చట్ట అమలు సంస్థలతో ఘర్షణలు జరిగే అవకాశం పెరుగుతుందని, అది హింసాత్మక పరిస్థితులకు దారితీయవచ్చని హెచ్చరిస్తున్నారు. అలాగే ప్రజా సమస్యలను వీధి నిరసనల కంటే శాసనసభలు, పార్లమెంట్ వంటి వేదికల్లో పరిష్కరించాలనే అభిప్రాయం కూడా బలపడుతోందని చెబుతున్నారు. మరోవైపు, కాంగ్రెస్ నాయకులు, పౌరహక్కుల సంఘాలు మాత్రం ఈ నిరసనకు మద్దతు తెలుపుతున్నాయి. శాంతియుతంగా సమావేశమై నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని వారు స్పష్టం చేస్తున్నారు. దేశానికి సంబంధించిన కీలక సమస్యలపై ప్రభుత్వాన్ని జవాబుదారీగా నిలబెట్టేందుకు అధికార కేంద్రాల సమీపంలో నిరసన చేపట్టడం కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమేనని వారి వాదన. నిరసనకారులు తమ ఉద్దేశం ఎట్టి పరిస్థితుల్లోనూ భద్రతా వలయాలను ఛేదించడం కాదని, ప్రభుత్వానికి ప్రజల అసంతృప్తిని స్పష్టంగా తెలియజేయడమేనని చెబుతున్నారు. నిరసనలను కేవలం ప్రభుత్వం నిర్ణయించిన ప్రాంతాలకే పరిమితం చేస్తే వాటి ప్రభావం తగ్గిపోతుందని, ప్రజల గొంతు అధికార యంత్రాంగానికి సమర్థంగా చేరదని వారు పేర్కొంటున్నారు. ఈ ఘటనతో ఆధునిక ప్రజాస్వామ్య దేశాల ముందున్న కీలక సవాలు మరోసారి వెలుగులోకి వచ్చింది. ఒకవైపు శాంతియుత నిరసన హక్కును కాపాడాల్సిన బాధ్యత ఉండగా, మరోవైపు రాజ్యాంగబద్ధ సంస్థలు, అత్యంత భద్రత కలిగిన ప్రభుత్వ కేంద్రాలను రక్షించడం కూడా అంతే ముఖ్యమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం భద్రతా బలగాలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి. రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ప్రభుత్వం, ప్రతిపక్షం, నిరసనకారులు, భద్రతా సంస్థలు పరస్పర బాధ్యతతో వ్యవహరించాలని పరిశీలకులు సూచిస్తున్నారు. ప్రజలకు తమ నాయకులను ప్రశ్నించే హక్కు ఉన్నప్పటికీ, శాంతియుత నిరసనల పరిమితులను పాటించడం ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# వంగపల్లి పీఏసీఎస్‌ను అభివృద్ధి చేస్తాం

- యూరియా కొరత లేకుండా బ్యాంకుల ద్వారా సరఫరా :
- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

జయభేరి, యాదగిరిగుట్ట, జులై 21:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి పీఏసీఎస్ పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమంలో బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పంట రుణాలు, ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి సంబంధించిన అన్ని సేవలను పారదర్శకంగా అందించడంలో పీఏసీఎస్ చైర్మన్,డైరెక్టర్లు కృషి చేయాలని సూచించారు.
రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతోందని,రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. రైతులకు అవసరమైన సౌకర్యాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సహకార సంఘాలు, రైతులకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. వంగపల్లి పీఏసీఎస్‌ను అభివృద్ధి చేస్తామని,ప్రతి రైతుకు సభ్యత్వం,లోన్లు ఇవ్వాలని తెలిపారు. యూరియా కొరత లేకుండా బ్యాంకుల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులందరికీ యూరియా అందిస్తామన్నారు. పీఏసీఎస్ పాలకమండలి అన్ని గ్రామాల్లో తిరిగి రైతులకు అవగాహన కల్పించాలని,రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని,అదే లక్ష్యంతో ప్రజలకు సేవకుడిగా పనిచేస్తున్నారు. ఆలేరులో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుంటే కొందరు ఓర్వలేక రీల్ అయిలయ్య అని ప్రచారం చేస్తున్నారని, నేను రీల్ అయిలయ్యను కాదని, రియల్ అయిలయ్యను అని ప్రజలందరికీ తెలుసని అన్నారు. కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని,మనం చేస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి నిరంతరం తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతో మాట్లాడి రైతుల కోసం మరిన్ని నిధులు తీసుకొస్తామని, ఆలేరు నియోజకవర్గంలోని త్వరలో మంత్రి తుమ్మలతో సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఆగస్టులోగా మరోసారి ఆలేరు నియోజకవర్గానికి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే అవకాశం ఉందని,ఆలేరుకు భారీగా నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్లి పీఏసీఎస్ నూతన పాలకవర్గంతో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రమాణస్వీకారం చేయించారు. వంగపల్లి పిఏసిఎస్ చైర్మన్‌గా నెమ్మాని సుబ్రహ్మణ్యం, పిఏసిఎస్ డైరెక్టర్లుగా కొల్లూరి పుష్ప, భాస్కరుని రఘునాథప్రసాద్, గిరబోయిన మానస, కొక్కలకొండ ఉపేందర్, సిద్ధిరాజు, యర్ర సంజీవ, కల్లేపల్లి మహేందర్, గుజ్జ బలరాం, జోగు అయిలయ్య, గద్దె లలిత, జోగు శంకర్, కుండె ఆంజనేయులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్యరెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనె ముంతల విమలా, సీసీఈవో నాగార్జున, సీఈవోలు భద్రారెడ్డి, ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సీఐ బాస్కర్

జయభేరి, యాదగిరిగుట్ట, జులై 21:

సైబర్ నేరాలపై ప్రజలు, యువకులు అప్రమత్తంగా ఉండాలని యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు యువకులను ఎక్కువగా టార్గెట్ చేస్తున్నారని,యువత నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికీ ఓటీపీ చెప్పొద్దని, బ్యాంక్ అధికారనో లేక పోలీసులమని చెప్పి భయపెట్టే ప్రయత్నం చేస్తారని,భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని,తొందరపడి మోసపోవద్దని హెచ్చరించారు. యువత,విద్యార్థులు డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. అక్రమంగా బెల్టు షాపులు నడుపుతున్నారని తెలిసినా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## వైభవంగా వరుణయాగం

- తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు



జయభేరి, యాదగిరిగుట్ట, జులై 21:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కొండపైన కొలువైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో వైభవంగా వర్ష పాశుపత వరుణ యాగం రెండో రోజుకు చేరుకుంది. ఎల్‌నినో ప్రభావంతో తీవ్రమైన అనావృష్టి నెలకొని వర్షాలు పడడం లేదని,ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రమంతా సస్యశ్యామలమై పాడి పంటలతో విలసిల్లాలనే సంకల్పంతో వరుణయాగాన్ని వేదపండితులు, పారాయణికులు,అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నుంచి పాడి పంటలకు కొరత లేకుండా పకృతి సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం పండితుల వేద మంత్రపఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాల నడుమ మండపారాధనలు, కలశస్థాపన, ఋష్యశృంగ విగ్రహస్థాపన, జపములు, పారాయణములు, అగ్నిప్రతిష్ఠ,పూర్వాంగ విధులు తదితర పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్ష పాశుపత వరుణ యాగంలో భక్తులు పాల్గొనగా, ఆలయ అర్చకులు వరుణయాగం విశిష్టతను వివరించారు.



## విద్యార్థుల గొంతు అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

- కొడే మహేష్

జయభేరి, మేడ్చల్ :

న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వివిధ నియామక పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకులు, ఉద్యోగాల భర్తీలో జాప్యం, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమని మేడ్చల్ మాజీ కౌన్సిలర్ కొడే మహేష్‌కురుమ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడినట్లు, కొందరికి రక్తస్రావం జరిగినట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. తమ భవిష్యత్తు కోసం న్యాయం కోరుతున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వరుసగా ప్రశ్నాపత్రాల లీకులు, నియామకాల్లో జాప్యం, నిరుద్యోగ సమస్యలతో యువత తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటికి సమర్థవంతమైన పరిష్కారం చూపడంలో విఫలమైందని విమర్శించారు. యువత ప్రశ్నిస్తే సమాధానాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం, వారిపై లాఠీలు ఎత్తడం దురదృష్టకరమైన పరిణామమని అన్నారు. విద్యార్థుల సమస్యలను వినకుండా అణచివేత చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదని పేర్కొన్న ఆయన, ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై పూర్తి వివరాలు వెల్లడించి, గాయపడిన విద్యార్థులకు అవసరమైన వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్నాపత్రాల లీకులపై కఠిన చర్యలు తీసుకొని, నియామక ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. యువత గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను గౌరవించి, వారికి న్యాయం చేసేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని మాజీ కౌన్సిలర్ కొడే మహేష్‌కురుమ కోరారు.

## బడ్జెట్ మంజూరు చేయడానికి సిద్ధం

జయభేరి, నారాయణపేట్ :



మక్తల్ - నారాయణపేట్ - కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు భూ సేకరణ విషయంలో పనులు జాప్యం జరగొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుతో పాటు కొడంగల్ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి సమీక్షించారు. ఎత్తిపోతల ప్రాజెక్టు పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టు భూసేకరణ పనులు జాప్యం జరగొద్దని, భూసేకరణకు అవసరమైన సర్వేయర్ల నియమించడంతో పాటు బడ్జెట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టంగా చెప్పారు. భూసేకరణ పనులను పూర్తి చేసి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని ఆదేశించారు. కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద చేపట్టిన అభివృద్ధి పనులను శాఖల వారిగా సమగ్రంగా సమీక్షించారు. కొనసాగుతున్న ఆయా పనుల వివరాలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు. ఆగస్టు 30న మళ్లీ వచ్చి పనులను సమీక్షిస్తానని, ఇక్కడే బస చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలో ఏ తండాలో రోడ్డు లేదన్న మాట వినిపించొద్దు, ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చూడాలని చెప్పారు. కొత్త గ్రామ పంచాయతీలకు సంబంధించి పంచాయతీ భవనాలను నిర్మించాలని, ఈఈ స్థాయి అధికారిని నియమించి నిరంతరం పనులు పర్యవేక్షించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## పార్టీ పటిష్టతకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అవకాశాలు కల్పించే బాధ్యత నాది

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్
- దేవరకద్రలో 'సర్' పై సమీక్ష సమావేశం

జయభేరి, దేవరకద్ర :



పార్టీ పటిష్టతకు కష్టపడిన ప్రతి ఒక్కరికి అవకాశాలు కల్పించే బాధ్యత నాదని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం చిన్న చింతకుంట, కౌకుంట్ల, దేవరకద్ర మండలాల బిఎల్ఎ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, చైర్మన్లు మండలం మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎస్ ఐ ఆర్ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 100% పూర్తయ్యేలా ప్రతి బిఎల్ఎ కృషి చేయాలని, షిఫ్టెడ్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆగస్టు 3వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ ఈనెల 25వ తేదీన చివరి తేదీగా భావించి ప్రతి బూత్ లో 100% ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. బిఎల్ఎ లు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పాలకులు మళ్ళీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారన్నారు. వారు ఎన్ని పగటి కలలు కన్న అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.
స్వయానా మాజీ ముఖ్యమంత్రి కూతురు కవిత బీఆర్ఎస్ ఈ జన్మలో అధికారంలోకి వచ్చేది లేదని చెప్పిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు. పార్టీ కార్యక్రమాలలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని, ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించుకొని వరుస క్రమంలో అవకాశాలు ఇస్తామన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అవకాశాలు కల్పించే బాధ్యత నాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఈ విషయంలో భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని ఎంత దుష్ప్రచారం చేసిన ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీతో దేవరకద్ర నియోజకవర్గంలో గెలిచి రెండోసారి దేవరకద్ర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. అంతేకాకుండా ఉమ్మడి జిల్లాలో 14కు 14 సీట్లను కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యే జిఎంఆర్ ధీమా వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండోసారి అధికారంలోకి తప్పక వస్తామన్నారు. 2034 వరకు ఇక్కడ అధికారంలో ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ సందర్భంగా 100% 'సర్' పూర్తయిన బూత్ లకు సంబంధించిన బిఎల్ఎ లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో బెంగుళూరు వాల్ పోస్టర్ ఆవిష్కరణ




జయభేరి, యాదగిరిగుట్ట, జులై 21:

దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరించడంలో భాగంగా ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ వాల్ పోస్టర్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో బీసి సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీర్ల అయిలయ్య వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. మహాసభకు బీసీలంతా భారీగా తరలిరావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు, భువనగిరి మండల అధ్యక్షులు జిన్న మల్లేష్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు సాంబేష్‌తో పాటు వివిధ బీసీ కుల సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో రూ.10 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు సీజ్



జయభేరి, వరంగల్:

నగరంలోని బంగారు ఆభరణాల దుకాణాల్లో బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిటీ నంబర్ లేకుండానే విక్రయాలు చేపడుతున్నట్లు గుర్తించి పలు ఆభరణాలను సీజ్ చేశారు. వివిధ దుకాణాల్లో రూ.10కోట్ల విలువైన సుమారు 8 కిలోల బంగారు ఆభరణాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయా దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్

జయభేరి, దేవరకద్ర :



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరామర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సయ్యద్ జకి మాతృమూర్తి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ దేవరకద్ర లోని జకి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ సీఐ అంజిరెడ్డిని కలిసిన తుడుం గణేష్




జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అంజిరెడ్డిని మేడ్చల్ మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తుడుం గణేష్ మాట్లాడుతూ మేడ్చల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే దిశగా సీఐ అంజిరెడ్డి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ -పుడూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు నడికుపు నాగరాజ్, నరేష్, పవన్, బాలరాజ్, మహేందర్, ప్రవీణ్, సాయి, సలీం తదితరులు పాల్గొని నూతన సీఐ అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు

- కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్
- కేటీఆర్

**జయభేరి, మంచిర్యాల :**

ఒక్క రైతులకే కాకుండా అన్ని వర్గాలకి హామీలిచ్చి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. యువతకు యువత డిక్లరేషన్ పేరిట చేసిన మోసం పైన యువ సంగ్రామ సదస్సు తో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాం. అక్కడ వచ్చిన యువత కాంగ్రెస్ ప్రభుత్వంని ముఖ్యంగా రేవంత్ రెడ్డిని ఎండగట్టారు. యువత చేతికి రేవంత్ రెడ్డి దొరికితే పొట్టు పొట్టు కొట్టేటట్టు ఉన్నారు. తెలంగాణలో మళ్లీ రైతు ప్రభుత్వం రావాలి అంటే కాంగ్రెస్ నాయకులను ఉరికించి తరమాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం నాడె లక్సెట్టిపేట లోని శ్రీ వాసవి గార్డెన్స్ లో జరిగిన రైతు సదస్సులో అయన పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ అప్పుడే తెలంగాణలో కేసీఆర్ ఆధ్వర్యంలో రైతు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంది. తెలంగాణ యువత, రైతన్నలు కలిసి కన్నెర్ర చేస్తే కాంగ్రెస్ నాయకులు బయటికి కూడా రాలేరు. ఇప్పటికే 31 నెలలు అన్ని వర్గాలను మోసపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇక మిగిలింది 29 నెలలు మాత్రమే. ఇప్పటికే కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్ అయిపోయింది. మంచిర్యాల ఎమ్మెల్యే మంచి పనులు చేయాలి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. కానీ మా పార్టీ నేతలను ప్రజలను వేధిస్తే ఊరుకునేది లేదు.



మంచిర్యాలలో పార్టీ శ్రేణులను ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి పేరు రాసి పెట్టుకోండి. అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులను, అధికారులను వేధించిన వారిని వదిలిపెట్టేదే లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు ప్రజల కోసం పని చేయాలి కాంగ్రెస్ కోసం కాదు. ఈ దుర్మార్గపు రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడకండి లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు అవుతాయి. యువత ఏ విధంగా తిరగబడిందో దేశ రాజధానిలో చూస్తున్నాము. ఢిల్లీలో వేల మంది పిల్లలు పార్లమెంట్ దగ్గర నిలబడి కేంద్రాన్ని గడగడలాడించిరో చూస్తూ ఉన్న చూసాము. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇదే పరిస్థితి ఎదురవుతుంది.

యువత ఆకాంక్షలను పట్టించుకోకుంటే తెలంగాణ ఉద్యమ కాలంలో మాదిరి ఉవ్వెత్తున ఎగిసి పడుతుంది. కాంగ్రెస్, బీజేపీలను తన్ని తరిముతుందని అన్నారు. ఉడుకు నెత్తురుతో యువత కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి తిరగబడే రోజు దగ్గరలో ఉన్నది. యువత, రైతన్నలు తిరగబడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా బయటికి తిరగలేరు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయక నిర్లక్ష్యం చేయడంతో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. రైతు కుటుంబాలకు న్యాయం జరగాలని బి.ఆర్.ఎస్ 8 గంటలు ధర్నా చేసినా ప్రభుత్వం మనసు కరగలేదు. రెండున్నర నెలలు గడిచిన రైతు కుటుంబాలను ఆదుకునే సోయి ప్రభుత్వానికి లేదు. కిరాతకమైన ప్రభుత్వం రాష్ట్రంలో పాలిస్తుంది. షాపులో దొరికే యూరియాను యాప్ ఇస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ఓటేసిన పాపనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాటేస్తుంది. కరువుకి పరిష్కారమైన కాళేశ్వరంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. కాళేశ్వరంలో పంపులు ఆన్ చేస్తే ఎల్లంపల్లికి నీళ్లొచ్చే అవకాశం ఉంది. కన్నెపల్లి వద్ద 94m ఎత్తులో నీరు పారుతున్నాయి... అన్నారం సిందిళ్ళ మెడిగడ్డ బ్యారేజీలు సమన్వయంతో నడిపిస్తే రోజుకు 3టీఎంసీల ఎత్తిపోయవచ్చు. రెండు పిల్లర్లు కుంగితే.. 36 నెలల్లో ఎందుకు రిపైర్ చేయడం లేదని రైతులు నిలదీస్తున్నారని మండిపడ్డారు.



## పార్టీ బలోపేతంతో పాటు ఎస్ఐఆర్‌పై సమీక్ష

- కాంగ్రెస్ నేతలతో వేముల మహేష్ గౌడ్ భేటీ

**జయభేరి, మేడ్చల్ :**

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్ సోమవారం గుండ్లపోచంపల్లి 299వ డివిజన్‌లో స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా చేపట్టడంతో పాటు ప్రజలకు చేరువయ్యేలా కార్యాచరణ రూపొందించాలని నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్ ముదిరాజ్‌తో కలిసి డివిజన్‌లో పార్టీ పరిస్థితి, కార్యకర్తల సమన్వయం, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిపై ఆరా తీశారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, మార్పులు-చేర్పులు సకాలంలో పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు చొరవ చూపాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బండారి నరేందర్ ముదిరాజ్, మాజీ జెడ్పీటీసీ, మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్, లేబర్ సెల్ అధ్యక్షుడు కావలి భాస్కర్, లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం డైరెక్టర్లు ఉదయ్ గౌడ్, బండారి అనిల్, షబ్బీర్, సోను, మాధవ్ రెడ్డి, సంపత్ గౌడ్, కండ్లకోయ వెంకట్, సత్తన్న, ప్రసాద్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో ఏల్ నినోపై రైతులకు అవగాహన సదస్సు




**జయభేరి, వర్గల్, జూలై 21 :**

వర్గల్ మండలం kగల్స గ్రామసభ సందర్భంగా రైతులకు ఏల్ నినో (ElNi"o) ప్రభావం, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి వినియోగంలో పాటించాల్సిన విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు పంటల ఎంపిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ నిర్వహణ, పంట నష్టాలను తగ్గించే చర్యలపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపివో ,apm, AEO, గ్రామ సర్పంచ్ కొండగల్ల గణేష్, ఉప సర్పంచ్ లక్ష్మి కొండల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రైతులు అధికారుల సూచనలను ఆసక్తిగా విని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## చైనాలో గోల్డ్ మెడల్ సాధించిన ప్రవళికకు ఉపాధ్యాయుల ఆర్థిక చేయూత

- ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన గుండ్లపల్లి అమ్మాయి
- తల్లిదండ్రులు, శిక్షకులకు ఘన సత్కారం



**జయభేరి, డిండి :**

చైనాలోని ఓర్డోస్ నగరంలో ఇటీవల జరిగిన తొలి ఆసియా అండర్23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్2026లో భారత మహిళల 4×400 మీటర్ల రిలే జట్టులో పాల్గొని స్వర్ణ పతకం (గోల్డ్ మెడల్) సాధించిన నల్గొండ జిల్లా, డిండి మండలం గుండ్లపల్లికి చెందిన నారిమళ్ల ప్రవళికకు స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్పీఆర్పీ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన అభినందన సభలో మండల పరిధిలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రవళిక క్రీడా, విద్య అవసరాల కోసం తమ ఉదారతతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాధారణ మేస్త్రీ కుటుంబానికి చెందిన ప్రవళిక అంతర్జాతీయ వేదికపై భారతదేశంతో పాటు మన తెలంగాణ రాష్ట్ర కీర్తిని చాటడం ఎంతో గర్వకారణమని ఉపాధ్యాయులు కొనియాడారు.

**పేదరికం అడ్డంకి కాదు**

ఈ సందర్భంగా తాజా మాజీ ఎంఈఓ, జెడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి జీహెచ్ఎం ఇస్లావత్ గోప్య నాయక్, తవక్లాపూర్ ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ డి. రాజేందర్ రెడ్డి, ఎస్జీటీ టీచర్ ముద్దాడ బాలరాజు మాట్లాడుతూ...విద్యార్థులు ఖచ్చితమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. పేదరికం దేనికీ అడ్డంకి కాదని, ఆ భావనను పూర్తిగా దూరం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా 'సింహం కుందేలు' కథను ఉదహరిస్తూ, పట్టుదల ఉంటే ఎంతటి మహానగర విద్యార్థులకైనా గ్రామీణ విద్యార్థులు పోటీ ఇవ్వవచ్చని వివరించారు.

**కోచ్, తల్లిదండ్రులకు సత్కారం**

అంతర్జాతీయ విజేతగా నిలిచిన ప్రవళిక తల్లిదండ్రులు రాంబాబువిజయ దంపతులను ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ఈ విజయానికి సహకరించిన కోచ్ పరుశురాం, పీఈటీ జ్యోతి, ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయురాలు మంగలను కూడా శాలువాలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు లింగిరి సత్యనారాయణ, పల్లె వెంకటయ్య, ఎస్టీయూటీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య నాగేశ్వరరావు, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్
- అడ్డాకులలో 'సర్' పై సమీక్ష సమావేశం

**జయభేరి, దేవరకద్ర :**



కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడే తిప్పి కొట్టాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సూచించారు. అడ్డాకులలో మంగళవారం భూత్పూర్, మూసాపేట్, అడ్డాకుల, కొత్తకోట మదనాపురం మండలాల బిఎల్ఎ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, చైర్మన్లు మండలం మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎస్ ఐ ఆర్ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 100% పూర్తయ్యేలా ప్రతి బిఎల్ఎ కృషి చేయాలని, షిఫ్టెడ్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆగస్టు 3వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ ఈనెల 25వ తేదీన చివరి తేదీగా భావించి ప్రతి బూత్ లో 100% ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ కార్యక్రమాలలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని, ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు.

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించుకొని వరుస క్రమంలో అవకాశాలు ఇస్తామన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అవకాశాలు కల్పించే బాధ్యత నాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఈ విషయంలో భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని ఎంత దుష్ప్రచారం చేసిన ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ సందర్భంగా 100% 'సర్' పూర్తయిన బూత్ లకు సంబంధించిన బిఎల్ఎ లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జంతర్ మంతర్‌లో విద్యార్థులపై లాఠీచార్జ్ అప్రజాస్వామికం

- రామన్నగారి రాఘవేందర్ గౌడ్

**జయభేరి, మేడ్చల్ :**

బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై పోరాడుతున్న వివిధ వర్గాల గొంతును అణిచివేసేందుకు నియంతృత్వ పోకడలు అవలంబిస్తోందని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఇది కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను బలప్రయోగంతో అణిచివేయకుండా, వారితో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలాగే, లాఠీచార్జ్‌కు బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ~~డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును~~ గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, విద్యార్థుల ఉద్యమాలను అణచివేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగిస్తాయని రామన్నగారి రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు.

## కుటుంబ కలహం.. మహిళ తీవ్ర గాయాలు




**జయభేరి, కొండమల్లేపల్లి :**

నల్గొండ జిల్లా మండల కేంద్రంలో కొన్ని రోజుల క్రితం ఇంటి పక్కవారితో జరిగిన ఘర్షణ కారణంగా మనస్తాపం చెందిన ఒక మహిళ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకోవడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు, కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇప్ప అంజమ్మ అనే మహిళ ఇంటి పక్కవారితో చిన్న విషయంలో వాగ్వాదం జరిగింది. ఈ ఘర్షణలో ఇరువైపులా దుర్భాషలాడుకోవడంతో మనస్తాపానికి గురైన అంజమ్మ ఇంట్లో పెట్రోల్ పోసుకొని లైటర్ తో నిప్పు పెట్టుకుంది. దీంతో ఆమె శరీరం పూర్తిగా కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పరామర్శించిన వారు సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఉపసర్పంచ్ పద్మ వెంకటయ్య వార్డు సభ్యులు ముచ్చర్ల మాధవి, కర్ణాకర్, గంట మల్లేష్, బిజిలి లింగం, పోస్కుల స్వప్న, శ్రీను, వస్కుల బక్కలయ్య, పర్వాత కొండల్ తదితరులు పరామర్శించినారు.

# హౌసింగ్ బోర్డు-తుమ్మ చెరువు రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు

- డిప్యూటీ కమిషనర్‌కు బీజేపీ నాయకుల కృతజ్ఞతలు

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి లైబ్రరీ వరకు రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు ప్రక్రియ ప్రారంభం కావడంతో ఈ విషయంలో కృషి చేసిన మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లిన ఫలితంగానే ఈ అభివృద్ధి పనులు ముందుకు వచ్చాయని మేడ్చల్ డివిజన్ బిజెపి కార్యదర్శి బండి విష్ణు గౌడ్ పేర్కొన్నారు. గిర్మాపూర్ బీజేపీ నాయకులు పలుమార్లు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించడంతో పాటు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ ద్వారా కూడా పలుమార్లు అధికారులతో మాట్లాడించి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 13న నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రోడ్డు సమస్యపై వినతిపత్రం సమర్పించగా అధికారులు సానుకూలంగా స్పందించి, రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల తరపున బీజేపీ నాయకులు చేసిన నిరంతర కృషి, పోరాటం ఫలితంగానే సమస్య పరిష్కారం దిశగా చర్యలు వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. అయితే ఈ అభివృద్ధి పనులను కొందరు కాంగ్రెస్ నాయకులు తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఎవరు నిరంతరం పోరాడారో, ఎవరి కృషివల్ల నిధుల మంజూరు ప్రక్రియ ప్రారంభమైందో ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉందని పేర్కొన్నారు. రోడ్డు సమస్యతో పాటు డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ప్రజా సమస్యలపై కూడా బీజేపీ నాయకులు నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి, సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పోరాడటమే బీజేపీ నాయకుల నిబద్ధత అని తెలిపారు. "ప్రజల కోసం ప్రశ్నిస్తాం... ప్రజల కోసం పోరాడతాం... ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించే వరకు వెనక్కి తగ్గం" అని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేడ్చల్ డివిజన్ బిజెపి కార్యదర్శి బండి విష్ణు గౌడ్, నాయకులు రాఘవ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులు కి కనీస వేతనం 26,000 ఇవ్వాలి

- చట్ట ప్రకారం సౌకర్యాలు అమలు చేయాలి

**జయభేరి, పరవాడ:**




సెక్యూరిటీ గార్డ్స్, వాచ్మెన్ లకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను పెంచి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పరవాడ సిఐటియు కార్యాలయంలో సెక్యూరిటీ గార్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ కనీస వేతనం 26,000 పెంచి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, రోజుకి 8 గంటల పని అమలు చేయాలని ఎనిమిది గంటలకు మించి పనిచేస్తే ఓవర్ టైం డబుల్ జీతం చెల్లించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాడ్యుటీ, సెలవులు వంటి చట్టపరమైన సౌకర్యాల్ని అమలు చేయాలన్నారు. ప్రమాద, ఆరోగ్యబీమా సదుపాయం కల్పించాలన్నారు, సెక్యూరిటీ ఏజెన్సీలు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు జిల్లాలో సెక్యూరిటీ గార్డులు పెద్దయాత్ర పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ పి సత్యనారాయణ, వి. కృష్ణ, ఎం అచ్చితరావు తదితరులు పాల్గొన్నారు

# పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు

**జయభేరి, విజయవాడ, జూలై 21 :**

రాష్ట్రంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన, సులభతరమైన సేవలు అందించేందుకే 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు' (RSK) ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని అధికారులను ఆదేశించారు సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంశం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను స్థాపిస్తున్నాం. ఇది ఎంతమాత్రమూ ప్రైవేటీకరణ కాదు" అని తేల్చిచెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు.పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల మాదిరిగానే ఈ కేంద్రాలు పనిచేస్తాయని,



వాటి పనివిధానాన్ని ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు.

పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల వల్ల ఆ ప్రక్రియ ఎంత సులువుగా మారిందో, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా అదే విధంగా మారుతుందని ఆయన వివరించారు.కొంతమంది ఉద్దేశపూర్వకంగానే ఈ కేంద్రాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. "వాస్తవాలను ప్రజలకు వివరించి, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదే. ఇక డాక్యుమెంట్ రైటర్లు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి ఉపాధికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తాం" అని భరోసా ఇచ్చారు.సమీక్షలో భాగంగా పలు ఇతర అంశాలపైనా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. 'దీపం2.0' పథకం లబ్ధిదారులకు సబ్సిడీ చెల్లింపులను క్రమబద్ధంగా చేపట్టాలని, వీలైతే నిర్దిష్ట తేదీల్లో చెల్లింపులు చేసేలా చూడాలని సూచించారు. పౌరసరఫరాల, ఆర్థిక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, సాంకేతిక అంశాలను పరిశీలించి దీనిని అమలు చేయాలన్నారు.అదేవిధంగా, కేవలం ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేయాలనే ఉద్దేశంతో ప్రజాప్రయోజనం లేని ఫిర్యాదులు చేసే 'లిటిగెంట్ పిటిషనర్ల'ను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. "రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి 81 మందిని గుర్తించాం. ఒక్కొక్కరు సగటున 246 పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపాలి. ప్రజాప్రయోజనం ఉన్న పిటిషన్లను తప్పక పరిశీలించాలి, కానీ దురుద్దేశంతో వేసే వాటిని గుర్తించాలి" అని అన్నారు. ఆర్థికేతర ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఆర్థికపరమైన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 49 శాతం వర్షపాత లోటు ఉందని, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ వ్యూహాలు అన్వేషించాలని సీఎం సూచించారు. రైతుల్లో అవగాహన కల్పించి, మెట్ట పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## హెచ్ ఎమ్ టీవీ వార్తపై బీఆర్ఎస్ శ్రేణుల మండిపాటు

- **పేయిడ్ న్యూస్‌లతో అసత్య ప్రచారం చేస్తే సాహించేదిలేదు కబాడ్దార్**
- **బి ఆర్ ఎస్ యువజన నాయకుడు ముదిగొండ హరిదాస్**

**జయభేరి, దేవరకొండ :**

మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పై హెచ్ ఎమ్ టీవీ ఛానెల్‌లో ప్రసారమైన వార్త ముమ్మాటికీ పేయిడ్ న్యూస్ అని బీఆర్ఎస్ దేవరకొండ యువజన నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యువజన నాయకుడు ముదిగొండ హరిదాస్ మాట్లాడుతూ.. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీలో ఉంటూనే కాంగ్రెస్ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించి, సొంత పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమైన వడ్త్యా రమేష్ అనే వ్యక్తి ఇప్పుడు పార్టీ నాయకత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ కోవర్టులుగా వ్యవహరిస్తూ పార్టీలో గందరగోళం సృష్టించడం, కార్యకర్తలను తప్పుదోవ పట్టించడమే ఇలాంటి పేయిడ్ వార్తల వెనుక ఉన్న అసలు కుట్ర అని ఆరోపించారు. పార్టీకి నష్టం చేకూర్చే ఇటువంటి వ్యక్తులపై అధిష్ఠానం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను పరిశీలించకుండా అసత్య ప్రచారాలకు వేదిక కల్పించడం సరైన జర్నలిజం కాదని హెచ్ ఎమ్ టీవీ యాజమాన్యానికి హితవు పలికారు. ప్రసార మాధ్యమాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఒక పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే కథనాలను ప్రోత్సహించడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి దుష్ప్రచారాలను వెంటనే నిలిపివేసి, పార్టీ అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలి. లేకపోతే బీఆర్ఎస్ శ్రేణుల తీవ్ర ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు. రామావత్ రవీంద్ర కుమార్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే సౌమ్య స్వభావం గల నాయకుడని, ఏ అర్ధరాత్రి ఫోన్ చేసినా వెంటనే స్పందించే వ్యక్తి అని మరోసారి గుర్తు చేశారు. అలాంటి నాయకుడిని కించపరిచేలా పేయిడ్ న్యూస్‌లు రాపిస్తే బాగుండదని హెచ్చరిక జారీ చేశారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి వివేక్

**జయభేరి, హైదరాబాద్ :**

ఎలాంటి ప్రకృతి విపత్తుల ప్రభావం ప్రజలపై పడకుండా, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని అమ్మవారిని కోరుకున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఖైరతాబాద్లో కాంగ్రెస్ నాయకుడు మధుకర్ యాదవ్ నివాసంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మంత్రి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిస్తే పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉంటారని అన్నారు. రైతులు సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మధుకర్ యాదవ్ ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో మధుకర్ యాదవ్కు మంచి పదవి లభించాలని ఆకాంక్షించారు.

# ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓటు బ్యాంకును దెబ్బతీసేందుకే SIR ప్రక్రియ

- **మాజీ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆరోపణ**

**జయభేరి, మేడ్చల్ :**



కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయంగా మద్దతుగా నిలిచే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓటు బ్యాంకును దూరం చేసేందుకే భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియను కఠినతరం చేసిందని మేడ్చల్ మాజీ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆరోపించారు. దేశంలో మరోసారి అధికారంలోకి రావాలనే రాజకీయ లక్ష్యంతోనే బీజేపీ ఈ ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకుందని విమర్శించారు. మంగళవారం గౌడవెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో SIR ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు. ఇప్పటికే మేడ్చల్ నియోజకవర్గంలో 46.35 శాతం ఓటరు నమోదు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లి, కిష్టాపూర్-పూడూరు, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలను నియమించి ప్రజలను SIR ప్రక్రియలో భాగస్వాములను చేస్తూ ఓటరు నమోదు కోసం పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నారని వివరించారు. మేడ్చల్ ప్రాంతం హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉండటంతో ఇక్కడ నివసించే చాలామంది ఓటర్లకు స్థానికంగా ఒక ఓటు, స్వగ్రామాల్లో మరో ఓటు ఉండే పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఒకే ప్రాంతంలో మాత్రమే ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉండటంతో ఈ ప్రక్రియలో ఓట్ల శాతం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుల పర్యవేక్షణలో ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ చురుకుగా పనిచేస్తోందని తెలిపారు. అయితే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు మాత్రం SIR ప్రక్రియకు దూరంగా ఉండి ప్రజల్లో అవగాహన కల్పించడంలో విఫలమయ్యాయని హరివర్ధన్ రెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మహేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్, మేడ్చల్ డివిజన్ అధ్యక్షుడు రాజు ముదిరాజ్, గుండ్ల పోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొడె మహేష్, వేముల శ్రీనివాస్ రెడ్డి,శ్రీరామ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 51శాతం ఫిట్మెంట్ తో పిఆర్సిని ప్రకటించాలి

- **1 ఆగస్టున తపస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ**
- **ఇన్చార్జి హెచ్ఎం శ్రీదేవి, తాపస్ మండల అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి**

**జయభేరి, దంతాలపల్లి, జూలై21 :**




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మూడు అంచల ఉద్యమ కార్యచరణ భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమ పోస్టర్ ను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దంతాలపల్లి మండల అధ్యక్షులు బండా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలైన పిఆర్సి ని 51శాతంతో ప్రకటించాలని, పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, సిపిఎస్ ని రద్దుచేసి ఓపీఎస్ ను అమలు,2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు అందజేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,2008 డీఎస్సీ ద్వారా కాంటాక్ట్ పద్ధతిలో నియామకమైన ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ గారు,ఎనగాండ్ల నాగిరెడ్డి, మరియు టి పి యు ఎస్ మండల భాద్యులు తిరుమల, ఈ కార్యక్రమంలో శ్రీలత, ధనలక్ష్మి, కల్యాణి, సుగుణ ,వేణుగోపాల్, రవి, విజయ్ కుమార్, మీర్ అలీ సాగర్,సాధిక్ అలీ, గుప్తా,సంతోష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సొంత ఊర్లో ఓటును వినియోగించుకోండి

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి ప్రజలకి దేవరకొండ ప్రాంతానికి చెందిన వారు హైదరాబాద్ మరియు ఇతరేతర ప్రాంతాలలో పనులు చేసుకుంటూ చిన్న చిన్న జాబులు చేసుకుంటూ ఉంటున్నటువంటి వారు ఖచ్చితంగా SIR లో భాగంగా మీ ఓటును గ్రామీణ ప్రాంతంలో తండల్లో నమోదు చేసుకోవాలని మనవి చేస్తూ మనము తండలో గ్రామాల్లో కాకుండా పట్టణంలో మున్సిపాలిటీ, గ్రేటర్ హైదరాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ లో కావచ్చు అక్కడ మీ ఓటుని ఉంచుకుంటే ప్రభుత్వం నుండి వచ్చేటువంటి పథకాలు మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ లో చాలా తక్కువగా అందుతాయి అలాగే గ్రామీణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రతి ప్రభుత్వము ముందుంటుంది కాబట్టి ప్రభుత్వం నుండి వచ్చేటువంటి పథకాలు అందాలంటే మీ ఓటుని గ్రామాల్లోనే ఉంచుకోండి ఓటు ప్రామాణికంగానే ఏ ప్రభుత్వమైనా పథకాలను రూపొందించుతాయి కాబట్టి మీ ఓటు గ్రామాల్లో ఉంటేనే మీకు గ్రామాల్లో ఏ నాయకులైన అడగడానికి మాట్లాడడానికి అవకాశం ఉంటుంది మీకు రావాల్సినటువంటి పథకాలు పింఛన్, డబల్ బెడ్ రూమ్, లేదా రేషన్ కార్డు కావచ్చు ఇతర ఏ ప్రభుత్వ పథకం కావాలన్నా కూడా గ్రామీణ ప్రాంతంలోనే మీ ఓటు హక్కు ఉంటేనే మీకు ప్రభుత్వ పథకాలు అందుతాయి మీకు అడగడానికి అధికారులను కలవడానికి వీలుంటుంది రాబోయే కాలంలో పౌరసత్వానికి సంబంధించి ఓటుతో లింకు పెట్టే అవకాశాలు కూడా ఉంటది కాబట్టి మీ ఓటుని గ్రామీణ ప్రాంతంలోనే మీ తండల్లోనే ఉండే విధంగా మీరందరూ కూడా చూసుకోవాలని మీకు BLO ఇచ్చిన ఫామ్ ని నింపి మీ గ్రామీణ ప్రాంతంలో మీ ఓటు ఉండే విధంగా చూసుకోవాలని మిమ్మల్ని అందరిని కోరుతున్నాను.



## కేజీబీవీ పాఠశాలను తనిఖీ

- **జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**

**జయభేరి, తుర్కపల్లి, జూలై 21 :**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల కేజీబీవీ పాఠశాలను మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాల పరిశుభ్రత, నీటి వసతి, వంటగది, స్టోర్ రూమ్ మొదలగు వాటిని పరిశీలించారు. 220 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో నీటి ఇబ్బంది కలుగుతుందని ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని అడిషనల్ కలెక్టర్ గ్రిడ్ ఈ కరుణాకర్ తో మాట్లాడి నీటి ఇబ్బందులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి. అనిత పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం



**జయభేరి, తుర్కపల్లి, జూలై 21 :**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల కేజీబీవీ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో పనిచేస్తున్న బోధన, బోధ నేతర సిబ్బంది సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ద్వారా సమస్యల తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం కోసం ఈరోజు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. మానవత దృక్పథంతో వారికి సమాన పనికి సమాన వేతనం ఆరోగ్య పథకంలో వీరికి కూడా భాగస్వాములు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షుడు పి. బిక్షమయ్య, మోడల్ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్ర బాధ్యులు సిలువేరు మహేష్, సీనియర్ యుటిఎఫ్ సభ్యులు ఎల్ల స్వామి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అనిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి..

- **వ్యవసాయ నిపుణులు సూచిస్తున్న బెస్ట్ వరి రకాలు**



**జయభేరి, తుర్కపల్లి, జూలై 21 :**

వరి పంట సాగును తగ్గించి తక్కువ నీటి అవసరమున్న పంటలను పండించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రీ ఉమా అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధరావత్ రమేష్ ఆధ్వర్యంలో ప్రస్తుత ఎల్ నీనో ప్రభావం గురించి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ నీటి అవసరమున్న పప్పు జాతికి చెందిన పప్పులు, కందులు, మినుములు, పెసర్లు బొబ్బెర్లు నూనె గింజ పంటలు, పొద్దు తిరుగుడు, కుసుమ, చిరుధాన్యాల పంటలు, కూరగాయలు పండించాలని అన్నారు. అనంతరం గ్రామంలోని ఆవుల రాజు కూరగాయల పంటను సందర్శించి రైతులకు కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. ఆవుల రాజు వాతావరణ మార్పుల వలన వరి సాగు మానివేసి కూరగాయల సాగు చేస్తున్నారని వ్యవసాయ అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జెస్సి, ఉపసర్పంచ్ సాయి, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు రాజిరెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

## బంజారాల సీత్ల పండుగ



**జయభేరి, తుర్కపల్లి, జూలై 21 :**

తుర్కపల్లి మండలం నాగాయ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో నాగాయ పల్లి తండాలో సీత్లా భవాని పండుగను గిరిజనులు వైభవంగా జరుపుకున్నారు. లంబాడి మహిళలు సాంప్రదాయాలు దుస్తులలో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాడిపంటలు బాగుండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కలు చెల్లించుకున్నారు. గిరిజన నృత్యలతో తండాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ధరావత్ ప్రవీణ్ నాయక్, నరేందర్ నాయక్, యూత్ అధ్యక్షులు మంగ నాయక్ నాయక్ రవి నాయక్ నరేష్ నాయక్ సురేష్ నాయక్ రమేష్ నాయక్ సురేష్, శ్రీకాంత్, తండా పెద్దమనుషులు, మహిళలు, తండావాసులు పాల్గొన్నారు.

# మేడ్చల్ రూరల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడిగా రాగం అర్జున్

- విద్యార్థి ఉద్యమాల నుంచి జిల్లా అధ్యక్ష పదవి వరకు ప్రస్థానం
- విద్యార్థి సమస్యలపై పోరాటాలు..
- ప్రభుత్వ కేసులు, జైలు జీవితం ఎదుర్కొన్న యువనేత..

✍ జయభేరి, మేడ్చల్, జూలై 21 :

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడిగా రాగం అర్జున్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్ నియామక పత్రాన్ని అందజేశారు. విద్యార్థి దశ నుంచే సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ ఎదిగిన అర్జున్‌కు పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మేడ్చల్ జిల్లా గిర్మాపూర్ గ్రామానికి చెందిన రాగం అర్జున్ చిన్ననాటి నుంచే రాజకీయాలపై ఆసక్తి పెంచుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చేరారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ పోరాటాలు చేపట్టి తన నాయకత్వ లక్షణాలను చాటుకున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తూ పార్టీ నాయకుల దృష్టిని ఆకర్షించారు.



## పార్టీ బలోపేతమే లక్ష్యం
### రాగం అర్జున్

జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా రాగం అర్జున్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి యువతను మరింతగా సంఘటితం చేస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. యువత సమస్యల పరిష్కారంతో పాటు మేడ్చల్ రూరల్ జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

**విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం..**

2009లో ఏబీవీపీ మేడ్చల్ మండల ఇన్‌చార్జిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన అర్జున్, 2011లో బోయినపల్లి బాగ్ కన్వీనర్‌గా, 2014లో మేడ్చల్ జోనల్ ఇన్‌చార్జిగా, 2015లో జిల్లా కోకన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం బీజేపీ నాయకత్వ ప్రోత్సాహంతో పూర్తి స్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టి 2016 నుంచి 2019 వరకు బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా, 2019 నుంచి 2023 వరకు జిల్లా ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. ప్రస్తుతం రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతూ జిల్లా అధ్యక్ష పదవిని అందుకున్నారు.

**ప్రభుత్వ విధానాలపై పోరాటాలు..**

విద్యార్థి, యువజన సమస్యలపై అనేక ఆందోళనల్లో పాల్గొన్న రాగం అర్జున్ పలు సందర్భాల్లో పోలీసు కేసులు, జైలు జీవితం కూడా ఎదుర్కొన్నారు. 2011లో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిలో పాల్గొనగా నమోదైన కేసులో ఐదు రోజులపాటు జైలులో ఉన్నారు. 2014లో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించాలని డిమాండ్ చేస్తూ అప్పటి మంత్రి ఈటల రాజేందర్ కాన్వాయిని అడ్డుకున్న కేసులో దాదాపు పదేళ్లపాటు కోర్టుల చుట్టూ తిరిగారు. అలాగే నిరుద్యోగుల సమస్యలు, గోవధ వ్యతిరేక ఉద్యమాలు తదితర అంశాలపై చేపట్టిన ఆందోళనల్లోనూ పాల్గొని కేసులు ఎదుర్కొన్నారు.

**విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి..**

తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థి నాయకుడిగా చురుకుగా వ్యవహరించిన అర్జున్, మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, క్రీడా ప్రాంగణం పూర్తి చేయడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు, విద్యార్థులకు సంక్షేమ పథకాల అమలు కోసం అనేక ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమయంలో కొత్త జిల్లాకు "మేడ్చల్" పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా సాధన సమితి చేపట్టిన ఉద్యమాల్లోనూ కీలక పాత్ర పోషించారు. సామాన్య కుటుంబం నుంచి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకు గిర్మాపూర్ గ్రామానికి చెందిన దళిత కుటుంబంలో జన్మించిన రాగం అర్జున్ ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి 2015లో బీకాం డిగ్రీ పూర్తి చేశారు. చిన్నతనంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో చేరి ప్రథమ వర్ష శిక్షణ పూర్తి చేశారు. విద్యార్థి ఉద్యమాల ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో బీజేవైఎం నాయకుడిగా కొనసాగుతున్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

✍ జయభేరి, తుర్కపల్లి, జూలై 21 :

తుర్కపల్లి మండలంలో పలు కుటుంబాలను మంగళవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. మాదాపురం గ్రామ మాజీ వార్డు సభ్యులు సిద్ధంకి మహేష్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన విషయాన్ని తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం గొల్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ బింగి పండు తండ్రి బింగి లక్ష్మయ్య ఇటీవల మరణించడంతో ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గుడిపల్లిలో ఘనంగా వనమోత్సవ కార్యక్రమం



✍ జయభేరి, గుడిపల్లి :

గుడిపల్లి మండల కేంద్ర స్థానిక సర్పంచ్ కూనరెడ్డి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. పెరుగుతున్న కాలుష్యం చెట్ల నరికివేత వాతావరణ మార్పులు తీరమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ విజయ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ అర్వపల్లి సీనయ్య వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ ఫీల్డ్ అసిస్టెంట్ అనిత మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తలలు పగలగొట్టడమే బిజెపి లక్ష్యమా..!

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.!
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్.!
- షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో భారీ ర్యాలీ.!
- భగత్ సింగ్ వారసులుగా ప్రాణాలు పోయినా పోరాడుతాం..!




✍ జయభేరి, షాద్ నగర్, జులై 21 :

దేశ రాజధానిలో జంతర్ మంతర్ వద్ద నీట్ యూజీ పరీక్షల అక్రమాలపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ, విద్యార్థి సంఘాల విద్యార్థులు ఆందోళన చేస్తుంటే ఆ విద్యార్థులపై బిజెపి ప్రభుత్వం ధమనకాండ ప్రయోగించి లాఠీ ఛార్జ్ చేసి విద్యార్థుల తలలు పగలగొట్టడం బాష్ప వాయువు ప్రయోగించి విద్యార్థులను అణచివేయడం దేనికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీలు ప్రయోగించి విద్యార్థుల తలలు పగలగొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎంతమంది విద్యార్థులపై లాఠీచార్జి చేసిన విద్యార్థి ఉద్యమం ఆగదని కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నీట్ యూజీ ప్రశ్న పత్రాల లీకేజీలో బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు...

## రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడలో జమదగ్ని మహాముని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్. పీర్జాదిగూడలోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన జమదగ్ని మహాముని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిగారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవితో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి సత్యనారాయణ, డీసీసీ ఉపాధ్యక్షులు బాలు రెడ్డి, కొల్తూరు సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, విష్ణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల గుర్తింపులో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ



✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన మహా ఉద్యమంలో, క్రియాశీలక పాత్రను పోషించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించి, వారి సేవలకు, త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ కోరారు. మంగళవారం నాడు ట్యాంక్ బండ్ లోని తెలంగాణ అమర జ్యోతిలో, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం, సంక్షేమంపై, జర్నలిస్టులతో ఉద్యమ గుర్తింపు కమిటీ నిర్వహించిన సంప్రదింపుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఉద్యమ సమయంలో జర్నలిస్టులు కేవలం వార్తలను సేకరించి ప్రచారం చేసే బాధ్యతకే పరిమితం కాలేదని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఆవేదనను, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేస్తూనే, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను, వాస్తవాలను ప్రజలకు చేరవేసి ఉద్యమానికి నైతిక బలం చేకూర్చడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తించారని ఆయన అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న వివక్షను, సామాజికఆర్థిక అసమానతలను, ప్రాంతీయ అన్యాయాలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకువచ్చారన్నారు. అనేక ప్రాంతాల్లో జర్నలిస్టులు ఉద్యమకారులతో కలిసి ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని, పలుచోట్ల ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీలకు నాయకత్వం వహించారని ఆయన గుర్తుచేసారు. ఉద్యమ సమయంలో పోలీసులు జర్నలిస్టులపై లాఠీచార్జీలు జరిపిన సంఘటనలు ఎన్నో చోట్ల చోటుచేసుకున్నాయని, ఉద్యమానికి కేంద్రంగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీతో పాటు పలు చోట్ల పోలీసులు కెమెరాలను ధ్వంసం చేయడం, వార్తా సేకరణను అడ్డుకోవడం, జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయడం, బెదిరింపులకు పాల్పడడం, గాయపర్చడం వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. అయినప్పటికీ విధినిర్వహణలో జర్నలిస్టులు వెనుకడుగు వేయలేదని, తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిచెప్పే బాధ్యతను నిర్వర్తించారన్నారు. అలాగే ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నందుకు పలువురు జర్నలిస్టులు తమ ఉద్యోగాలను కూడా కోల్పోయారని, కొందరు యాజమాన్యాల ఒత్తిళ్లను ఎదుర్కొన్నారని, మరికొందరు తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇచ్చినందుకు ఉద్యోగాలకు రాజీనామా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, అయినా వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి తెలంగాణ సమాజం కోసం తమ జీవితాలను అంకితం చేశారని విరాహత్ తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఎంపిక కమిటీ ఈ అంశాన్ని సానుభూతితో పరిశీలించి, ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని సేవలందించిన జర్నలిస్టులకు ఉద్యమకారులుగా గుర్తింపు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో జర్నలిస్టుల సేవలు, త్యాగాలు చిరస్థాయిగా నిలిచేలా కమిటీ న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా యూనియన్ వినతిపత్రాన్ని కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్, శోభన్ రెడ్డిలకు అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## వెంకట సాయి నగర్ కాలనీ సీసీ రోడ్లకు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చొరవ

- కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి



✍ జయభేరి, ఉప్పల్ :

వెంకట సాయి నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను తక్షణమే మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు, ఏ. విజయేందర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారు లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి కాలనీలోని పలు అంతర్గత వీధులు ఇప్పటికీ మట్టి రోడ్లుగానే ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి చిన్నారులు, వృద్ధులు, మహిళలు నిత్యావసర పనుల కోసం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, ఇతర సేవా వాహనాలు కాలనీలోకి సులభంగా చేరుకోలేని పరిస్థితి నెలకొన్నదని వివరించారు. అదేవిధంగా రోడ్లు సరిగా లేకపోవడంతో దుమ్ము, బురద కారణంగా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. కాలనీలో నివసిస్తున్న వందలాది కుటుంబాలు సంవత్సరాలుగా సీసీ రోడ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలించి వెంటనే స్పందించారు. కాలనీలో సీసీ రోడ్ల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని కోరుతూ సంబంధిత జోనల్ కమిషనర్‌కు వాట్సాప్ ద్వారా తన సిఫారసు లేఖను పంపించారు. కాలనీ మొత్తం రోడ్లకు సమగ్ర ఎస్టిమేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొంటూ, కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సీసీ రోడ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎండి జాంగిర్, కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నం.. కావొస్తోంది అధికారి ఎక్కడ..?

- ఉద్యోగాలు చేస్తున్నారా? లేక జమీందారులా..?
- ఫరూక్ నగర్ ప్రభుత్వ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పరిస్థితి

✍ జయభేరి, షాద్ నగర్ :

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రభుత్వ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మధ్యాహ్నం కావస్తున్న అధికారి ఇంకా పత్తాకులేడు. ఇటీవల ఫరూక్ నగర్ సబ్ రిజిస్టర్ అధికారి శ్రీనివాస్ అనారోగ్యంతో సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇన్చార్జిగా షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వికాస్ రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్పచెప్పారు. అయితే సీనియర్ అసిస్టెంట్ వికాస్ రెడ్డి ఇప్పటివరకు రాకపోవడంతో పలువురు ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకొని మధ్యాహ్నం 12 గంటల వరకు ఉద్యోగానికి రాకపోవడం ఏమిటంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకుని సమయానుకూలంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే వారు ఇతర పనులపై వెళ్లిపోవాలనుకునేవారు ఈ సార్ కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం 10:30 గంటలకు మొదటి స్లాట్ రిజిస్ట్రేషన్ జరగాలి వికాస్ రెడ్డి మాత్రం నుండి 11 : 45 వరకు కార్యాలయానికి చేరుకోలేదు.. ఇప్పుడే దర్జాగా వచ్చి 12 గంటలకు ఆయన మొదటి స్లాట్ స్టార్ట్ చేస్తారు.. వీళ్లు అధికారుల లేక జమీందారుల అర్థం కావడం లేదని ప్రజలు గుసుగుతున్నారు.

## మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి



✍ జయభేరి, సైదాపూర్ :

ఢిల్లీలో ప్రధానమంత్రి ఇంటి వద్ద లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ.. సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ధర్నా చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టు అప్రజాస్వామికం, అనైతికమని ఈ చర్య వల్ల భవిష్యత్తులో బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హక్కుల కోసం పోరాడుతున్న నీట్ విద్యార్థులకు న్యాయం జరగాలని వారి కోసం దేశమంతా ఒక్కటై పోరాడాలని వెంటనే రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీ MP లందరిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మునిగంటి స్వప్నసంతోష్, మునిపాల సునీతరవి, గ్రామ శాఖ అధ్యక్షులు వెల్దిరాజు, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అజయ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయికుమార్, సీనియర్ నాయకులు కొమురయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ అడ్వకేట్ అందె వెంకటేశ్వర్లు, కిషన్ రావు, యువజన నాయకులు వేముల శ్రీనివాస్ వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పీరియడ్స్ టైమ్‌లో చేసే వర్కవుట్స్

## అవి చేయవద్దంటున్న నిపుణులు

నెలసరి సమయంలో వ్యాయామం చేయాలా వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం నెలసరి సమయంలో తేలి కపాటి , సరైన వ్యాయామాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతా యి. అయితే తీవ్రమైన వ్యాయామాలకు దూరంగా ఉండటం ఉత్తమం. రుతుక్రమ సమయంలో శరీరం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. ఇది కేవలం ఆహారానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు, వ్యాయామం పట్ల కూడా దృష్టి సారించాలి. అంతర్జాతీయ యోగా దినోత్సవం సమీపిస్తోంది. రుతుక్రమ సమయంలో ఏ యోగాసనాలు వేయవచ్చు.వేటిని నివారించాలి అనే విషయాలు మీకు తెలుసా? గోల్డ్ మెడలిస్ట్ శిల్పా దాస్ దీనికి సంబంధించిన వివరాలను పంచుకుంటున్నారు. రుతుక్రమ సమయంలో మీరు నడక, పరుగు, ఫ్రీహ్యాండ్ వ్యాయామాలు, స్కిప్పింగ్ (జంపింగ్ రోప్), బరువులు ఎత్తడం, సైక్లింగ్ వంటి మీకు నచ్చిన ఏ రకమైన వ్యాయా మాన్నైనా చేయవచ్చని శిల్పా దాస్ చెబుతున్నారు. న్యూస్18 బెంగాల్ కథనం ప్రకారం క్రంచెస్, లంజెస్, పైలేట్స్ ,యోగా వంటివి కూడా ఇందులో ఎంపికలే. వీటిని మితంగా లేదా తీవ్రమైన స్థాయిలో కూడా చేయవచ్చు.

మీకు శారీరకంగా బాగా అనిపిస్తున్నంత వరకు, మీరు ఎలాంటి వ్యాయామమైనా చేయవచ్చు. ఈ ప్రత్యేక రోజుల్లో, మీకు చేయడానికి సౌకర్యవం తంగా అనిపించే వ్యాయామాలను ఎంచుకోండి. మీరు చాలా అలసటగా లేదా నీరసంగా అనిపిస్తే నెలసరి సమయంలో అధిక వ్యాయామానికి దూరంగా ఉండటం మంచిది. వ్యాయామం మీ శరీరానికే కాకుండా మీ మనసుకు కూడా మేలు చేస్తుంది. క్రమం తప్పని వ్యాయామం ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడానికి, బాగా నిద్రపోవడాని కి , చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. క్రమం తప్పని వ్యాయామ దినచర్యను పాటించడం వల్ల నెలసరి తలనొప్పులు, నడుము నొప్పులు వం టివాటిని నివారించవచ్చు.

ఇది పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలను నిర్వ హించడాన్ని సులభతరం చేస్తుంది. అలాగే ఇది శరీరం అంతటా రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది. అందువల్ల రుతుక్రమ సమయంలో కేవలం పడుకోవడం లేదా కూర్చోవడం కంటే, ఏదైనా శారీరక కార్యకలాపాల్లో పాల్గొనడం అన్ని విధాలా ఆరోగ్యకరమైన అలవాటు. స్త్రీ రోగ నిపుణురాలు డాక్టర్ శాశ్వత మండల్ చెప్పిన దాని ప్రకారం అండాశయాలకు సంబంధించిన నిర్దిష్ట సమస్యలు ఉన్నవారికి మాత్రమే తాడుతో గెంతుట (jumping rope) వంటి కొన్ని రకాల వ్యాయా మాలు చేయవద్దని సూచించబడింది. అయితే రుతుక్రమ సమయంలో ఇతర రకాల వ్యాయామా లను మాత్రం చేయవచ్చు.

రుతుక్రమ సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో స్ట్రెచింగ్ లేదా తేలికపాటి యోగా, ముఖ్యంగా 'బాలాసన' అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి.'మార్జాలాసనం' ఇది కండరాల నొ ప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది.

ప్రతి స్త్రీ శరీరం భిన్నంగా ఉంటుంది కాబట్టి శ్రమతో కూడిన వ్యాయామాలు లేదా అధిక ఒత్తిడిని నివారించి, వారి వారి శారీరక పరిస్థితికి అనుగుణంగా వ్యాయామం చేయాలి. రుతుస్రావం సమయంలో 30-40 నిమిషాల తేలికపాటి నడక రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది కడుపు నొప్పిని తగ్గించడానికి అద్భుతంగా పనిచేస్తుంది.



# హార్ట్ ఎటాక్‌కు ముందు ఫైనల్ వార్నింగ్స్ ఇవే..!

## శరీరంలో ఈ మార్పులు కనిపిస్తే అస్సలు లైట్ తీసుకోవద్దు

హార్ట్ ఎటాక్ ముందు ఛాతినొప్పి, శ్వాసకోశ ఇబ్బంది, చెమటలు, తీవ్రమైన అలసట, జీర్ణ సమస్యలు వస్తాయని డాక్టర్ హెచ్చరిక, లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి ప్రస్తుత ఆధునిక కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని హఠాత్తుగా కబళిస్తున్న మహమ్మారి హార్ట్ ఎటాక్ . ఒకప్పుడు యాభై, అరవై ఏళ్లు పైబడిన వారిలోనే ఈ సమస్య కని పించేది, కానీ నేడు మారుతున్న జీవనశైలి, విపరీ తమైన మానసిక ఒత్తిడి, జంక్ ఫుడ్స్ అలవాటు, నిద్రలేమి కారణంగా ఇరవై, ముప్పై ఏళ్ల యువత కూడా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే చాలా మంది హార్ట్ ఎటాక్ అనేది అకస్మా త్తుగా వస్తుందని భావిస్తారు. విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్ రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం, గుండెపోటు వచ్చే కొన్ని రోజుల ముందు లేదా కొన్ని గంటల ముందే మన శరీరం కొన్ని స్పష్టమైన ముందస్తు సంకేతాలను, ఫైనల్ వా ర్నింగ్స్‌ను ఇస్తుంది. వాటిని సరైన సమయంలో గుర్తించి అలర్ట్ అయితే ప్రాణాపాయం నుండి సులభంగా బయటపడవచ్చు అంటున్నారు. గుండెపోటుకు సంబంధించి శరీరం ఇచ్చే మొదటి, అత్యంత ముఖ్యమైన సంకేతం ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి. ఛాతీ మధ్యభాగంలో విపరీతమైన ఒత్తిడి, ఎవరో గట్టిగా నొక్కి పట్టిన ట్టు ఉండటం లేదా మంటగా అనిపించడాన్ని అస్సలు తేలికగా తీసుకోకూడదు. చాలా మంది దీనిని సాధారణ గ్యాస్ సమస్య లేదా ఎసిడిటీ అని భ్రమపడి నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నొప్పి కేవలం ఛాతీకే పరిమితం కాకుండా క్రమంగా ఎడమ చేయి, మెడ, దవడ, వెనుక భాగం వైపు పాకుతు న్నట్టు అనిపిస్తే అది ఖచ్చితంగా గుండె జబ్బుకు సంకేతమేనని గ్రహించాలి. ఇటువంటి అసౌక ర్యం పదే పదే వస్తుంటే ఆలస్యం చేయకుండా వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

ఇక శరీరంలో వచ్చే రెండో ప్రధానమైన మార్పు.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా విపరీతమైన చెమటలు పట్టడం. ఎలాంటి శారీరక శ్రమ చేయకపోయినా, ఏసీ గదిలో కూర్చున్న ప్పటికీ ఒక్కసారిగా ఒళ్లంతా చల్లటి చెమటలు పట్టడం హార్ట్ ఎటాక్‌కు బలమైన సూచన. గుండెకు రక్తప్రసరణ సరిగ్గా అందనప్పుడు, అది రక్తాన్ని పంప్ చేయడానికి సాధారణం కంటే ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడానికి మెదడు చెమట గ్రంథులను ప్రేరేపిస్తుంది. దీనితో పాటు ఊపిరి ఆడకపోవడం, కొద్ది దూరం నడిచినా గుండె వేగంగా కొట్టుకుంటూ పరుగు తీసినట్లు అనిపిస్తే గుండె ప్రమాదంలో ఉందని అర్థం.

ఇక మూడో, నాల్గో మార్పుల విషయానికి వస్తే.. తీవ్రమైన అలసట, మైకం, జీర్ణక్రియలో అకస్మా త్తుగా వచ్చే తేడాలు. రాత్రి వేళల్లో పర్ఫెక్ట్‌గా నిద్ర పోయినప్పటికీ, పగటిపూట విపరీతమైన నీరసం, కాళ్లు చేతులు ఆడనంత అలసటగా అనిపించడం గుండె బలహీనతకు సంకేతం. ఎందుకంటే గుండె సరిగ్గా పనిచేయనప్పుడు మెదడుతో పాటు శరీరం లోని ఇతర అవయవాలకు ఆక్సిజన్ కలిగిన రక్తం సరిగ్గా అందదు. దీనివల్ల తల తిరగడం, కళ్లు బైర్లు కమ్మడం లేదా స్పృహ తప్పి పడిపోయే పరిస్థితులు వస్తాయి. అలాగే కొందరిలో హార్ట్ ఎటాక్‌కు ముందు వికారం, వాంతులు కావడం లేదా కడుపులో విపరీతమైన అసౌకర్యం వంటి లక్షణా లు కూడా కనిపిస్తాయి. గుండె అనేది మన ప్రా ణానికి ఆధారం, అందుకే పైన పేర్కొన్న నాలుగు మార్పులలో ఏ ఒక్కటి మీ శరీరంలో కనిపించినా 'లైట్' తీసుకోవద్దు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఊబకాయం ఉన్నవారు మరియు కుటుంబంలో గుండెజబ్బుల చరిత్ర ఉన్నవారు ఈ లక్షణాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం చాలా అవసరం. అన్నింటి కంటే ముఖ్యంగా ఏటా ఒకసారి గుండెకు సంబం ధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రాబోయే ముప్పును ముందే అడ్డుకోవచ్చు.

(సేకరణ : News 18)



# పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫి న్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బోహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించ డానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.

శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకో వాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మా ణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

### పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయ లు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి.ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### రాజ్మా పరాఠా, కప్పు పెరుగు

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.

### సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్


సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్

ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభి స్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభి స్తాయి.

### మొలక పెసర్లు ఓట్స్ చీలా

ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొ రుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.



# పుట్టినరోజునే కొత్త కంపెనీ ప్రారంభం..!



దక్షిణాది సినీ నటి సాక్షి అగర్వాల్ తన జీవితంలో మరో కీలక అడుగు వేశారు. నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఇప్పుడు వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి తన చిరకాల కలను నిజం చేసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 'ఓకూ (OKU)' పేరుతో ప్రీమియం పెర్ఫార్మెన్స్ న్యూట్రిషన్ కంపెనీని అధికారికంగా ప్రారంభించారు. కొత్త సంస్థ ప్రారంభం సందర్భంగా సాక్షి అగర్వాల్ భావోద్వేగంగా స్పందించారు. ఈ ప్రాజెక్ట్ కోసం తాను గత ఐదేళ్లుగా నిరంతరం పరిశోధనలు నిర్వహిస్తూ, ఉత్పత్తుల నాణ్యత, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజల అంచనాలకు తగ్గట్టుగా అత్యుత్తమ నాణ్యత కలిగిన పోషకాహార ఉత్పత్తులను రూపొందించడమే నా లక్ష్యం. ప్రతి ఉత్పత్తి విషయంలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో పనిచేశాను అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో అనేక న్యూట్రిషన్ ఉత్పత్తులకు సినీ ప్రముఖులు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారని, అయితే తాను ప్రారంభించిన సంస్థకు తానే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం ఎంతో గర్వంగా ఉందని సాక్షి తెలిపారు. సినిమా షూటింగ్‌లతో పాటు ఫిట్‌నెస్‌పై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తూ ఈ సంస్థను నిర్మించానని, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే నాణ్యమైన ఉత్పత్తులను ప్రజలకు అందించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు.



# మనసాగదే.. కొనసాగదే..

కన్నడ అగ్ర హీరో యశ్ నటించిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'టాక్సిక్' వచ్చే నెల 26న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఇందులో యశ్ సరసన ఐదుగురు కథానాయికలు నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. అదే సమయంలో మోతాదుకు మించిన బోల్డ్ సీన్స్ ఉన్నాయంటూ విమర్శలు కూడా వచ్చాయి. ఈ వివాదాల నడుమ చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేస్తున్నది. మంగళవారం 'మనసాగదే..' (తెలుగు వెర్షన్) అనే రెండో పాటను విడుదల చేశారు. యశ్, తారా సుతారియాలపై ఈ పాటను తెరకెక్కించారు. 'మనసాగదే..కొనసాగదే..నను నన్నుగా నిలువనీయదే' అంటూ అందమైన ప్రేమ భావనలతో ఈ పాట సాగింది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. నయనతార, కియారా అద్వాణీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి కథానాయికలుగా నటించారు.

# ఎంతటి విజేతలకైనా ఓటమి తప్పదు!



అగ్ర కథానాయకుడు, బిగ్ బి అమితాబ్‌బచ్చన్ సోమవారం అర్ధరాత్రి తన వ్యక్తిగత బ్లాగ్‌లో పెట్టిన ఓ పోస్ట్‌తో ఆయన అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఇటీవల తాను శస్త్రచికిత్స చేయించుకొని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు ఆయన పోస్ట్‌లో తెలిపారు. అయితే సర్జరీ తాలూకు పూర్తి వివరాలు అమితాబ్ వెల్లడించలేదు. ఐసీయూలో తీసుకున్న చికిత్స కంటే డిశ్చార్జ్ తర్వాత ఇంటి దగ్గర కోలుకోవడం అది పెద్ద సవాలు అని అయన తెలిపారు. 'నా జీవితంలో శారీరకంగా, మానసికంగా ఇది అత్యంత క్లిష్ట సమయం. ఎంతటి విజేతలైనా ఏదో ఒకరోజు ఓటమిని ఎదుర్కోవాల్సిందే. ఈ పరిస్థితుల్ని కొందరు ధైర్యంగా ఎదుర్కొంటారు. కొందరు లొంగిపోతారు. ప్రయత్నం చేస్తూ ధైర్యంగా ఉండేవారే ఎప్పటికీ ఛాంపియన్‌లుగా నిలుస్తారు. అలా చేయలేని వారు గత వైభవంగా మిగిలిపోతారు. అందరూ ఆరోగ్యంగా ఉండండి' అని అమితాబ్ తన బ్లాగ్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్ చూసిన అభిమానులు అనారోగ్యం నుంచి ఆయన త్వరగా కోలుకోవాలని పోస్ట్‌లు పెడుతున్నారు.

# 'స్పిరిట్'పై సందీప్ రెడ్డి వంగా బిగ్ అప్‌డేట్



డార్లింగ్ ప్రభాస్, టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన రోజు నుంచే ఎప్పుడెప్పుడు అప్‌డేట్ వస్తుందా అని అంతా వెయిట్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా డిలే అవుతుందంటూ వస్తున్న రూమర్స్‌కు ఒకే ఒక్క స్టేట్‌మెంట్‌తో చెక్ పెడుతూ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇచ్చిన అప్‌డేట్ డార్లింగ్ ఫ్యాన్స్‌లో జోష్ తీసుకువచ్చింది? డార్లింగ్ ప్రభాస్ స్పిరిట్ షూటింగ్ స్టేటస్ ఏంటి? అసలు అనుకున్న టైమ్‌కి సినిమా రిలీజ్ అవుతుందా లేదా? అని ఫ్యాన్స్ కన్‌ఫ్యూజన్‌లో ఉన్న టైమ్‌లో సందీప్ రెడ్డి వంగా అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. రీసెంట్ ఈవెంట్‌లో స్పిరిట్ సినిమా తాము ప్లాన్ చేసుకున్న షెడ్యూల్ ప్రకారమే పూర్తవుతుందన్నారు.

అంతేకాదు, ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 40 శాతం పూర్తయిందని చెప్పి ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇచ్చారు. మిగతా 60 శాతం బ్యాలెన్స్ కూడా ఎక్కడా బ్రేక్ లేకుండా కంప్లీట్ చేసేందుకు పక్కా ప్లానింగ్‌తో ఉంది మూవీ టీమ్. షూటింగ్ డిలే అవుతోందని, సినిమా పోస్ట్‌పోన్ అవుతుందన్న రూమర్స్‌కు ఈ అప్‌డేట్‌తో చెక్ పెట్టారు. ఎలాంటి ఆలస్యం లేకుండా, గతంలో ప్రకటించినట్లుగానే 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా స్పిరిట్‌ను రిలీజ్ చేయబోతున్నట్టు క్లారిటీ ఇచ్చారు. 'స్పిరిట్ మీ అందరికీ కచ్చితంగా నచ్చుతుంది' అని సందీప్ చెప్పిన మాటలతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఫస్ట్ టైమ్ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. సందీప్ మార్క్ వయొలెన్స్, ఎమోషనల్ డ్రామాకు ప్రభాస్ కటౌట్ తోడైతే థియేటర్లలో పూనకాలు ఖాయమని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు ఫ్యాన్స్. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ చిత్రాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన వంగా.. స్పిరిట్‌ను తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్‌గా రూపొందిస్తున్నారు.

బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నారు.

# సెంటిమెంట్‌కు బ్రేక్!

'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్‌సుకుమార్ కలయికలలో తెరకెక్కబోతున్న తాజా సినిమా అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ సినిమా సెప్టెంబర్‌లో లాంఛనంగా ప్రారంభం కానున్నట్లు సమాచారం. 'పుష్ప' 'పుష్ప2' వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్ తర్వాత సుకుమార్ చేస్తున్న సినిమా ఇదే కావడంతో జాతీయ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌పై హైప్‌క్రియేట్ అయింది. ప్రస్తుతం హీరోయిన్‌ను ఖరారు చేసే పనిలో చిత్రబృందం ఉన్నట్లు తెలిసింది. కృతిసనన్, రుక్మిణి వసంత్‌లపై లుక్ టెస్ట్ కూడా చేసినట్లు వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా ఖరారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. 'పుష్ప' ఫ్రాంఛైజీ చిత్రాలతో తనకు నేషనల్ లెవల్‌లో స్టార్‌డమ్‌ను తీసుకొచ్చిన దర్శకుడు సుకుమార్‌పై అభిమానంతో ఈ సినిమాలో భాగం అయ్యేందుకు రష్మిక మందన్న సుముఖంగా ఉందని చెబుతున్నారు. ఇదిలావుండగా కెరీర్ ఆరంభం నుంచి సుకుమార్ తన సినిమాల్లో కథానాయికల్ని రిపీట్ చేయలేదు. ఒకవేళ 'ఆర్‌సీ17'లో రష్మిక మందన్న నాయికగా ఖరారైతే సుకుమార్ ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ చేసినట్లేనని అభిమానులు అనుకుంటున్నారు.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**